

# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

సెప్టెంబర్ 4-10, 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 29 | పేజీలు : 10


## చిన్న ఆలోచన విశ్వగతిని మార్చివేస్తుంది



జ్యోతి వెలిగించి ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్టార్టప్ కాన్‌క్లేవ్‌ను ప్రారంభిస్తున్న ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి

### నూతన అంశాలను నేర్చుకోవడానికి యువత ఆసక్తి చూపాలి

### ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ప్రజల ఆరోగ్యం, పర్యావరణ అంశాలపై యువత ఆలోచన చేస్తూ పనిచేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 6న ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఎస్‌టిపిఐ, ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషనన్ కౌన్సిల్, ఏయూ ఆ హబ్ సంయుక్తంగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్టార్టప్ కాన్‌క్లేవ్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ యువత మస్తిష్కంలో ఉద్భవించే చిన్న ఆలోచనకు విశ్వగతిని మార్చే శక్తి ఉందన్నారు. ఆర్థిక వృద్ధికి చోదకశక్తిగా యువతరం మారాలని సూచించారు. ఆలోచనే వర్తమాన తరానికి పెట్టుబడిగా నిలుస్తోందన్నారు. భారతీయ గ్రామీణ ప్రాంతాలలో సైతం బలమైన వ్యాపార, నూతన ఆవిష్కరణల మూలాలు ఉన్నాయన్నారు. ఆలోచన మీదయితే మార్గదర్శకం, సహకారం అందిచడానికి మేము సిద్దంగా ఉన్నామన్నారు. ఆర్థిక సహకారం అందించడానికి, పెట్టుబడిదారులను సమీకరించడానికి పూర్తి సహకారం అందించడం జరుగుతుందన్నారు.

సమాజ సమస్యలను గుర్తించడం, అవగాహన పొందడం అలవరచుకోవాలని, తద్వారా

తరువాయి 2 లో

## వర్సిటీలో భారీ అన్న సమారాధన





**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం సెక్యూరిటీ విభాగం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులను నిర్వహిస్తు న్నారు. దీనిలో భాగం గా మంగళవారం ఏయూ పరిపాలనా భవనం వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి స్వయంగా విచ్చేసి ఉద్యోగులకు ఆహార పదార్థాలను వడ్డించారు. కార్యక్రమంలో సిఎస్ఓ మహ్మద్ ఖాన్, డాక్టర్ జి.రవి కుమార్ పాల్గొన్నారు.

## ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటుకు రూ 5 కోట్లు మంజూరు

### ఏయూ వీసీకి ఉత్తర్వులు అందజేసిన ఏపి ఫుడ్ ప్రోసెసింగ్ సొసైటీ సిఈఓ

### ఫుడ్ సైన్సెస్‌లో నూతన కోర్సులు ప్రారంభం



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వ విద్యాలయంలో అత్యాధునికి ఫుడ్ టెస్టింగ్ లాబరేటరీ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రోసెసింగ్ సొసైటీ రూ 5 కోట్లు మంజూరు చేసింది. బుధవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(సిఈఓ) ఎల్.శ్రీధర్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీసీ పప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఏయూలో సుదీర్ఘ కాలంగా ఫుడ్ సైన్స్‌లో పీజీ కోర్సును నిర్వహిస్తున్నామని, ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి ఫుడ్ సైన్సెస్‌లో

తరువాయి 8 లో

## అవార్డు గ్రహీతలకు అభినందనలు



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** రాష్ట్ర ప్రభుత్వం నుంచి గురుపూజోత్సవం రోజున ఉత్తమ ఆచార్యులుగా పురస్కారాలను అందుకున్నా ఏయూ ఆచార్యులు రెక్టార్ ఆచార్య కె.సమత, ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి, ఆచార్య కె.ఈశ్వర్ కుమార్‌లను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. ఇటువంటి

తరువాయి 2 లో

## మేనేజ్‌మెంట్, పరిశోధనపై విదేశీ విశ్వవిద్యాలయం పర్యటన

### ఏయూ ఇసి మెంబర్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్



వార్త 2 లో

## భారత్‌ను విశ్వగురువుగా నిలపండి

### ఏఐసిటిఈ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ద చంద్రశేఖర్

### ఘనంగా భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రధానోత్సవం




భారత్ ఎడ్యుకేషనల్ ఎక్సెలెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో మాట్లాడుతున్న అఖిల భారత సాంకేతిక విద్యామండలి(ఏఐసిటిఇ) చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** భారత దేశాన్ని విశ్వగురువుగా నిలపడానికి ఆచార్యులు కృషి చేయాలని అఖిలభారత సాంకేతిక విద్య మండలి(ఏఐసిటిఈ) చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ద చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం ఉదయం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రధానోత్స వంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నూతన విద్యా విధానం

తరువాయి 3 లో

# మేనేజ్‌మెంట్, పరిశోధనపై విదేశీ విశ్వవిద్యాలయం పర్యటన

## ఏయూ ఇసి మెంబర్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్

**ఏయూ న్యూస్ సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ మెంబర్, వెల్ఫేర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ మేనేజ్ మెంట్ ప్రిన్సిపాల్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్, డ్యూక్స్ విశ్వవిద్యాలయం పర్ద్యూ విశ్వవిద్యాలయం మేనేజ్మెంట్, పరిశోధన రంగాల పై డాక్టర్ డిహెచార్ శర్మ డైరెక్టర్ ఆఫ్ ఐపి ప్రొటెక్షన్ ప్రాసెస్, హెడీ అరోలా, గ్లోబల్ పార్టనర్షిప్ డైరెక్టర్ పర్ద్యూ ఇండియా పార్టనర్షిప్ కోర్ ఫెసిలిటీ డాక్టర్ నటాషా నికోలైడిస్, పర్ద్యూ కంప్యూటర్ సైన్స్ హెడ్ డాక్టర్ సునీల్ ప్రభాకర్, బిండ్లీ బయోసైన్స్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ రామస్వామి సుబ్రమణియన్ రామ్‌తో సమావేశం అయ్యారు.

## ఏయూ ఆచార్యులుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

▶▶ మొదటి పేజీ తరువాయి

అవార్డులు విశ్వవిద్యాలయ ప్రతిష్టను పెంపొందిస్తాయన్నారు. మరింత ఉత్సాహంతో బోధన, పరిశోధన రంగాలలో పనిచేయాలని సూచించారు.

### ఆచార్య కె.సమత.....



ఆచార్య కె.సమత ఆంధ్రవిశ్వ విద్యాలయం భౌతిక శాస్త్ర విభాగం సీనియర్ ఆచార్యులుగా, ఏయూ రెక్టార్‌గా సేవలు అందిస్తున్నారు. రెక్టార్‌గా అల్ట్రా సోనిక్స్‌లో పరిశోధన చేసి డాక్టరేట్ సాధించారు. ఆమెకు 36 సంవత్సరాల బోధన అనుభవం ఉంది. 1986లో ఏయూ లో అధ్యాపక వృత్తిని ప్రారంభించారు. 2007 నుంచి ప్రొఫెసర్‌గా పదోన్నతి సాధించారు. ఆచార్య సమత విభాగాధిపతిగా, బిఓఎస్ చైర్మన్‌గా, యూజీసీ ఎస్ఏపి కోఆర్డినేటర్‌గా, మహిళా గ్రీవెన్స్ సెల్ సభ్యురాలిగా పనిచేసారు. వివిధ విశ్వవిద్యాలయాల ఎంపిక కమిటీ సభ్యురాలిగా, బిఓఎస్ సభ్యురాలిగా పనిచేసారు. 2018 సంవత్సరంలో ఏయూ నుంచి బెస్ట్ అకడమీషియన్ అవార్డును పొందారు.

### ఆచార్య కె.ఈశ్వర కుమార్....



ఆచార్య కె.ఈశ్వరకుమార్ ఫార్మశీ కళాశాలలో 2006లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరారు. ఆయన 181 పరిశోధన పత్రాలను ప్రచురించారు. 2021లో ఏపి సైంటిస్ట్ అవార్డును అందుకున్నారు. బెస్ట్ రీసెర్చర్ అవార్డుతో పాటు పలు అవార్డులను సాధించారు. ఇప్పటి వరకు ఆయన 35 మందికి పరిశోధన మార్గదర్శకం అందించారు. ఆచార్య ఈశ్వర కుమార్ మూడు పేటెంట్‌లు కలిగి ఉన్నారు. మరో రెండు పేటెంట్‌లు పరిశీలనలో ఉన్నాయి.

### ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి....



ఏయూ సివిల్ ఇంజినరింగ్ విభాగాధిపతిగా ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి పనిచేస్తున్నారు. ఆయన పర్యవేక్షణలో 9 మంది డాక్టరేట్ అందుకున్నారు. 110 పరిశోధన పత్రాలను ప్రచురించారు. ఆయన మార్గదర్శకంగా 31 సదస్సులు, వర్క్‌షాప్‌లు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ నుంచి ఇంజనీర్ ఆఫ్ ది ఇయర్ 2006 అవార్డును ఆయన అందుకున్నారు. 2014లో బెస్ట్ అకడమీషియన్ అవార్డును, 2020లో ఏపి సైంటిస్ట్ అవార్డును అందుకున్నారు.

# చిన్న ఆలోచన విశ్వగతిని మార్చివేస్తుంది

▶▶ మొదటి పేజీ తరువాయి

వాటిని పరిష్కారాలను చూపడం సాధ్యపడుతుందన్నారు. తరగతిగది బోధనకు అదనంగా నైపుణ్యాలను జోడించడం ఎంతో అవసరమని, దీనికోసం ఇంటర్న్‌షిప్‌లు తప్పనిసరి చేయడం జరుగుతోందన్నారు. యువతను ఆవిష్కర్తలుగా నిలపడానికి అవసరమైన వ్యవస్థను సిద్ధం చేసామన్నారు. ఇంటిగ్రేటెడ్ స్టార్టప్ సిస్టంను అభివృద్ధి చేసామని టెక్ స్టార్టప్, ఫుడ్, ఫార్మశీ, జెనిటిక్, మెరైన్ ఇంక్యుబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. ఏయూలో ఏర్పాటు చేసిన స్టార్టప్ సెంటర్‌లో 38 అంకుర పరిశ్రమలు తమ సేవలను నిర్వహిస్తున్నాయన్నారు.

సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా సీనియర్ డైరెక్టర్ డాక్టర్ దేవీష్ త్యాగి మాట్లాడుతూ డిజిటల్ ఇండియాలో భాగంగా ఎంటర్‌ప్యూనర్స్‌ను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవడంలో విశాఖ ముందంజలో ఉందన్నారు. దేశ వ్యాప్తంగా 220 బిపిఓలు ఏర్పాటు అయ్యాయన్నారు. ఎస్‌టిపిఐకి దేశ వ్యాప్తంగా 62 కేంద్రాలు ఉన్నాయన్నారు. విశాఖ కేంద్రం రెండు దశాబ్దాల క్రితం ప్రారంభించామన్నారు. బిపిఓ 2.0 పథకాన్ని తీసుకువస్తున్నామని, దీనిలో విశాఖ ముందుండాలని తెలిపారు. నెక్ట్స్ జనరేషన్ ఇంక్యుబేషన్ స్కీం తీసుకువస్తున్నామన్నారు.

ఇఎస్‌సి చైర్మన్ సందీప్ నురూల మాట్లాడుతూ ఆలోచనలను విజయవంతమైన వ్యాపారంగా మార్పు చేయడం ఎంతో అవసరమన్నారు. విజయం ఒక నిరంతర ప్రక్రియగా మార్పు చేసుకోవాలన్నారు. సాంకేతికత శరవేగంగా మార్పుకు లోనవుతోందని, దీనిని నిశితంగా గమనించాలన్నారు. స్టార్టప్‌లు స్థానిక ఆర్థిక ప్రగతికి ఉపకరిస్తాయన్నారు. ఒక గ్రామీణ నిరక్షరాస్యుడైన వ్యక్తి తయారు చేసిన ఇటుకల తయారీ పరికరం నేడు 8 దేశాలకు ఎగుమతి చేయడం జరిగిందన్నారు. ఆవిష్కరణలు ఎప్పుడైనా, ఎక్కడనుంచయినా




రావచ్చునన్నారు.

ఎస్‌టిపిఐ డైరెక్టర్ సి.డి.వి రామ్ ప్రసాద్, సిఎస్‌సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గుర్మీత్ సింఘ్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో సిఎస్‌సి ఏపి చాప్టర్ చైర్మన్ పంతుల సుధాకర్, ఏపి ఇన్నోవేషన్ సొసైటీ సిఈఓ అనీల్ కుమార్, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం ఇఎస్‌సి సంస్థ ఏయూ ఇన్నోవేషన్ సొసైటీ, ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంక్యుబేషన్ సెంటర్‌లతో అవగాహన ఒప్పందం చేసుకున్నాయి. ఒప్పంద పత్రాలపై సిఓస్‌సి చైర్మన్ సందీప్ నరుల, గుర్మీత్ సింఘ్‌లు, ఏపి ఇన్నోవేషన్ సొసైటీ సిఈఓ అనీల్ కుమార్, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌లు సంతకాలు చేశారు.






బి. సమిదా దేవి ఐఆర్ఎస్
కమిషనర్ ఆఫ్ కస్టమ్స్ అండ్ జి.ఎస్.టి

# ఏయూ అంటే బ్రాండ్ నేమ్

## బి.సమిదా దేవి, I.R.S

ఆంధ్రా యూనివర్సిటీ అంటే కేవలం పేరు మాత్రమే కాదు. అది ఒక బ్రాండ్ ఆంధ్రా యూనివర్సిటీలో చదివితే ఉద్యోగం వచ్చినట్లే. నేను ఈ స్థాయికి రావడానికి కారణం ఆంధ్రా యూవనిర్సిటీలో చదవడమే.

ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి బి.సమిదాదేవి పదో తరగతి వరకూ కె.వి.బి. ఆర్.టి.ఎల్, దాలిగామ్, ఆస్సాంలో చదివారు. ఇంటర్ మీడియట్ వాల్టేర్ కేంద్రీయ విద్యాలంలోనూ, బీఎస్‌సీ కంప్యూటర్స్ సెయింట్ జోషెప్ కాలేజి ఫర్ ఉమెన్ విశాఖపట్నంలో చదివారు. అనంతరం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో ఆరేళ్లపాటు బాధ్యతలు నిర్వహించారు. ఈమెకు సివిల్స్‌కి వెళ్ళాలన్న ఆసక్తితో 1998-2000 ఆంధ్రా యూనివర్సిటీలో ఎంబీఏ ఫైనాన్స్ చేశారు. తాను ఉన్నత స్థాయికి చేరుకొనేందుకు ఆంధ్రా యూనివర్సిటీలో చదువు కోవడం ఎంతో ఉపయోగపడింది. ఆంధ్రా యూనివర్సిటీలోని డాక్టర్ వి.ఎస్.కృష్ణ లైబ్రరీలో పుస్తకాలు తీసుకొని చదువుకోవడంతో పాటు, తన తోటి విద్యార్థుల నుండి పుస్తకాలు మార్చుకొని ఒకరికొకరు సహాయం చేసుకొనే వాళ్లం. అలాగే తమ ఆచార్యులు ఎంతో ప్రోత్సాహం కల్పించి నన్ను ఉన్నత స్థాయికి చేరుకొనేందుకు సహాయపడ్డారు. వారికి నా ధన్యవాదాలు.



### సివిల్ సర్వీసెస్‌లో...

2003లో జిరిగిన సివిల్ సర్వీసెస్ పరీక్షలలో ప్రతిభ కనబరిచారు. దేశవ్యాప్తంగా సివిల్ సర్వీసెస్‌లో 233 ర్యాంకు సాధించారు. ఐఆర్ఎస్ (కస్టమ్స్ మరియు పరోక్షపన్నులు) శాఖలో అధికారిగా 2004లో బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్, విశాఖపట్నం, బెంగళూర్‌లలో పనిచేసి, డిప్యూటేషన్‌పై డైరెక్టర్ (జి.ఎస్.టి. కౌన్సిల్ సెక్రటేరియేట్) గా విధులు నిర్వహిస్తుండగా ఈ ఏడాది ఆగస్టు 31న కస్టమ్స్ మరియు పరోక్ష పన్నుల కమిషనర్‌గా పదోన్నతి పొందారు.

### విద్యార్థులకు ఒక మాట

సివిల్ సర్వీస్ సాధించాలనే విద్యార్థులకు సమిదాదేవి కొన్ని సూచనలు చేశారు. అందుబాటులో ఉన్న పోస్టుల కంటే దరఖాస్తుల సంఖ్య చాలా ఎక్కువగా ఉన్నందున మీరు చివిరి వరకూ పొందడంలో విఫలమైతే మీరు ఎం చేస్తారనే దానియొక్క ప్లాన్-బి మీ వద్ద ఉందని నిర్ధారించుకొండి. క్రమశిక్షణతో కూడిన కృషి కొన్ని సార్లు, ప్రపంచంలోనే అత్యంత కఠినమైన పరీక్షలలో ఒకటిగా పిలువబడే వాటిని చేధించవచ్చు. దరఖాస్తు నింపడం నుండి ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ వరకూ చాలా కాలం పట్టడం కొన్ని సార్లు నిరుత్సాహం అనిపిస్తుంది. కాబట్టి, విద్యార్థులు ప్రిపరే షన్ ప్రారంభించే ముందు మీ ఎంపిక, కెరీర్‌ను నిర్ధారించుకోవాలి. ఐఆర్ఎస్ అధికారిగా నా వ్యక్తిగత అనుభవానికి సంబంధించినంత వరకూ నేను వైవిధ్యతను అనుభవాన్ని పొందాను. అలాగే వ్యక్తిగత సంతృప్తి కూడా సాధించాను. ఈ పరీక్షకు వెళ్లిన యువతకు ప్రోత్సాహం కల్పిస్తాను. వీరు ప్రస్తుతం వస్తున్న పరిజ్ఞానం కలిగి ఉంటారు. సమాజంలో మంచి పనిచేయడానికి యువత ముందుండాలి. యువత సహజంగా మంచి పనిచేయ డానికి అలాగే రిస్క్ తీసుకోవడానికి కూడా ఇష్టపడతారు. వీరంతా వర్సిటీలో చదువు కున్న పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని, ఉన్నత ప్రతిభ సాధించి, వర్సిటీకి కుటుంబ సభ్యులకు మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం కామర్స్ మేనేజిమెంట్ ఆచార్యలకు, ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి నా

# భారత్‌ను విశ్వగురువుగా నిలపండి

▶▶ మొదటి పేజీ తరువాయి

2020ని అమలు చేయడం లో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందన్నారు. విశాఖలో తీర ప్రాంత ఆధారితంగా జరిగే క్రీడలను నిర్వ హించాలన్నారు, తద్వారా అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందన్నారు.. వనరులను పూర్తిస్థాయిలో సద్విని యోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఎంతో అవసరమన్నారు. పరిశ్రమలను కళా శాలలతో అనుసంధానం జరపాలని చెప్పారు. విద్యావ్యవస్థలకు అధ్యాపకులే ప్రాణమన్నారు. పుస్తక జ్ఞానానికి, ప్రత్యక్ష జ్ఞానాన్ని జోడించాలని సూచించారు. త్వరలో అధ్యాపకులకు సైతం ఇంటర్న్‌షిప్‌లను అందించడం జరుగుతుందన్నారు. నూతన జ్ఞానాన్ని పొందడానికి నిరంతరం పనిచేయాల న్నారు. ఉన్నత విద్య మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రా రెడ్డి మాట్లాడుతూ అధ్యాపక వృత్తి ఒక ప్రత్యేకమైన కళగా నిలుస్తుందన్నారు. దేశ భవిష్యత్తు ఆచార్యుల చేతుల్లో ఉంటుందన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ



ఉపాధ్యాయ వృత్తి అమితమైన సంతృప్తిని ఇస్తుంద న్నారు. అధ్యాపకులు నిత్య విద్యార్థులేనన్నారు. కార్యక్రమంలో బ్రెయిన్ ఓ విజన్ సిఈఓ గణేష్ నాగ్, సిటో హెల్త్‌కేర్ సిఈఓ ఎస్.వి కృష్ణ ప్రసాద్, సామాజిక వేత్త కవిత నటరాజన్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రసంశలు అందుకున్న 175 మంది ఆచార్యులను సత్కరించారు.

# అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయి

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి
## ఏయూ ఆచార్యులకు బెస్ట్ అకడమీషియన్ అవార్డుల ప్రదానం
## సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** అవార్డులు మనపై మరింత బాధ్యతను పెంచుతాయని ఆంధ్రా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అన్నారు. సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ముందుగా ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలోని సర్వేపల్లి విగ్రహానికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏయూ సెనేట్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ సర్వేపల్లి నడయాడిన ఆంధ్రా యూనివర్సిటీ పుణ్యభూమిగా నిలుస్తుందన్నారు. అవార్డులు మనపై మరింత బాధ్యతను పెంచుతాయన్నారు. జాతీయ స్థాయిలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్ అవార్డును సాధించడం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆచార్య కె.సమత, ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి, ఆచార్య కె.ఈశ్వర్ కుమార్‌లు అవార్డులను సాధించడం గర్వకారణమన్నారు. విద్యార్థులను నిరంతరం అభ్యాసకులుగా మార్చాలని సూచించారు. క్రమశిక్షణ విద్యలో భాగమన్నారు. నిరంతరం కష్టించే తత్వం కలిగి ఉండాలన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమానికి ఆచార్యులు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాల న్నారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ చేతుల మీదుగా ఐదుగురు ఆచార్యులకు బెస్ట్ అకడమీషియన్ అవార్డులను అందజేశారు. న్యాయ కళాశాల నంచి ఆచార్య వి.విజయలక్ష్మి, ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఆచార్య కె.రమా సుధ, ఫార్మసీ కళాశాల నుంచి ఆచార్య ఏ.కృష్ణ మంజరి పవార్, సైన్స్ కళాశాల నుంచి ఆచార్య పి.శ్యామల, ఆర్ట్స్ కళాశాల నుంచి ఆచార్య టి.షారోన్‌రాజులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ బెస్ట్ అకడమీషి యన్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, ఆచార్య ఎస్.కె భట్టి, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, డీన్‌లు, అధికారులు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ దేశానికి చేసిన సేవలు ఎనలేనివి

## భారతీయ శాస్త్ర పరిశోధకులు ఆచార్య కె.రజని
## తత్వ శాస్త్ర విభాగంలో ఉపాధ్యాయ దినోత్సవం



డాక్టర్ సర్వేపల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తత్వ శాస్త్ర విభాగం అధికారులు

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ తత్వవేత్తగా, విదేశీ రాయబారిగా, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా వివిధ హోదాల్లో దేశానికి చేసిన సేవ ఎనలేనిదని కొనియాడారు. సెప్టెంబర్ 5న ఆంధ్రా యూనివర్సిటీ తత్వ శాస్త్ర విభాగంలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి(ఉపాధ్యాయ దినోత్సవం) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య రజని మాట్లాడుతూ ప్రపంచంలో మానవతా విలువలు పెంపొందించడంలో సర్వే పల్లి విశేషమైన కృషి చేశారన్నారు. తత్వ శాస్త్ర శాఖాధిపతి ఆచార్య వానపల్లి వెంకటరావు మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్లాయం ఉప కులపతిగా, తత్వ శాస్త్ర విభాగంలో గౌరవ ఆచార్యుడిగా రాధాకృష్ణ చేసిన సేవలను వివరించారు. తత్వశాస్త్రం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిదని మానవతా విలువలు వెలుగొందాలి అంటే తత్వశాస్త్ర అధ్యయనం ఏ రంగంలోని వారికైనా అత్యంత ఆవశ్యకమని తెలియజేశారు. ప్రధాన ఉపన్యాసకులు ఆచార్య ఎం వీ కృష్ణయ్య మాట్లాడుతూ తత్వశాస్త్ర విభాగం లో భారతీయ తత్వశాస్త్రం ప్రాముఖ్యతను ప్రపంచదేశాలకు తన హిస్టరీ ఆఫ్ ఇండియన్ ఫిలాసఫీ గ్రంథము ద్వారా తెలియజేశారని చెప్పారు. భారత ప్రభుత్వం ఒక తత్వశాస్త్ర ఆచార్యుని భారతదేశ అత్యున్నత మైన రాష్ట్రపతి పదవిలో ఉంచి ప్రపంచానికి భారతదేశం యొక్క ఆదర్శవంతమైన జీవనవిధానాన్ని తెలియజేసిందన్నారు. రాధా కృష్ణ తన జీవిత కాలంలో అనేక కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ విలువలకు ఎప్పుడూ తిలోదకాలు ఇవ్వలేదన్నారు. తన జీతభత్యాల లో కేవలం 25 శాతం మాత్రమే తీసుకుని మిగిలిన 75 శాతం జీతాన్ని ప్రధానమంత్రి సహాయ నిధికి అందించే వారని పేర్కొన్నారు. ఉపనిషత్తులు, భగవద్గీతను ఆంగ్లంలోకి అనువదించి ప్రపంచానికి వాటిలో ఉన్న గొప్ప సారాన్ని తెలియజేసిన మహా వ్యక్తిగా అభివర్ణఇంచారు. త్వరలో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తత్వ శాస్త్ర విభాగంలో ఫిలసాఫికల్ కౌన్సిలింగ్లో ఒక సంవత్సరం పిజి డిప్లమో ప్రారంభించడానికి అనుమతి కోరామని, అధికారుల అనుమతి లభించిన వెంటనే ప్రారంభిస్తామని తెలిపారు. కుటుంబ సంబంధాలు మానవ సంబంధాలు క్షీణిస్తున్న ఈ తరుణంలో ఫిలసాఫికల్ కౌన్సిలింగ్ యొక్క అవసరము ప్రాధాన్యత చాలా ఎక్కువగా ఉందని తెలియజేశారు. వి.కృష్ణయ్యను ఘనంగా తస్కరించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది పరిశోధకులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.



# ఈ వారం డాక్టరేట్లు

## ఫిలాసఫీ విభాగంలో కుమార్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, సెప్టెంబర్:** విశాఖ పట్నం సెయింట్ జాన్స్ ఫారీస్‌లో సీనియర్ పాస్టర్‌గా పనిచేస్తున్న గోవాడ జె.ఎ.ఎస్. కుమార్‌కు డాక్టరేట్ లభించింది. సీనియర్ రీసెర్చ్ ఫెలో ఐ.సి.పి.ఆర్ మార్గదర్శ కత్వంలో విజయవంతంగా పరిశోధనను పూర్తి చేసినందుకుగాను గోవాడ జె.ఎ.ఎస్. కుమార్‌కు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో కుమార్‌కు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు. కుమార్ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో శిల్పకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వ విద్యాలయం ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో ఆరవింద శిల్ప కొణతాలకు ఏయూ డాక్టరేట్ లభించింది. ఆచార్య కె. రమా సుధ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ శిల్పకు అందజేసి అభినందించారు. అలాగే ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్ విభాగం ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు శిల్పను అభినందించారు.

## ఎడ్యుకేషన్ విభాగంలో జ్యోతిర్మయికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ విభాగం పరిశోధక విద్యార్థి జ్యోతిర్మయికి డాక్టరేట్ లభించింది. ఆచార్య రంగనాథం పర్య వేక్షణలో విజయ వంతంగా పరిశోధన పూర్తి చేశారు. జ్యోతిర్మయికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో డాక్టరేట్ ఉత్తర్వులు అందజేసి అభినందనలు తెలిపారు. అలాగే విభాగం ఆచార్యులు పరిశోధకులు విద్యార్థులు జ్యోతిర్మయిని అభినందించారు.

# ఆచార్యుల జ్ఞానం సమాజానికి ఉపయుక్తంగా నిలవాలి

## డిఎస్‌టి సలహాదారు ఎస్.కె వర్ష్నె



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్‌టీ ఎస్.కె వర్ష్నె

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** విశ్వవిద్యాలయ ఆచార్యుల జ్ఞానం సమాజానికి ఉపయుక్తంగా నిలవాలని భారత శాస్త్ర సాంకేతిక విభాగం(డిఎస్‌టి) ఇంటర్నేషనల్ కోపరేషన్ విభాగాధిపతి, సలహాదారు ఎస్.కె వర్ష్నె అన్నారు. శనివారం ఆయన ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. అనంతరం వర్సిటీ ఆచార్యులనుద్దేశించి ప్రాజెక్టులు సాధించడం అంశంపై ప్రసంగించారు. మన ఆలోచనలను ప్రస్ఫుటం చేయడం, సమర్ధవంతంగా పరిశోధన మంజూరు చేసే విభాగానికి నివేదించడంలో ఎదురయ్యే సవాళ్లను వివరించారు. ప్రాజెక్టు ప్రపోజల్ తయారు చేసే సమంలో సరళమైన భాషను వినియోగించాలని సూచించారు. సమాజానికి ఉపయుక్తంగా మన పరిశోధన ఉండే విధంగా చూడాలన్నారు. నూతన సాంకేతికతలపై పనిచేయడం ఎంతో అవసరమన్నారు. అవసరమైతే సీనియర్ ఆచార్యుల సలహాలు, మార్గదర్శకం స్వీకరించాలని సూచించారు. నవ్య ఆలోచనలతో పనిచేసే వారికి జాతీయ, అంతర్జాతీయ సంస్థలు సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు.

ప్రాజెక్టు ప్రపోజల్ తయారీలో నూతనత్వం, సరళమైన భాష, సమాజ ఉపయోగిత, కాల పరిమితి, వాస్తవికత దృక్పధం వంటివి ఎంతో కీలకంగా నిలుస్తాయన్నారు. చివరి నిమిషంలో ప్రాజెక్టు ప్రపోజల్‌ను పంపడం సరికాదన్నారు. విభిన్న సంస్థలు, వ్యక్తులతో కలసి పనిచేయడం, మేధో హక్కులు విభజన తదితర అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ పరిశోధనల్లో ప్రగతిని సాధించాలన్నారు. ప్రాజెక్టులను సాధించే దిశగా ప్రతీ ఆచార్యుడు కృషి జరపాలని సూచించారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, డీన్ ఆచార్య కె.బసవయ్య, ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ హెచ్.పురుషోత్తం, ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, ఆచార్యులు పాల్గొన్నారు. అనంతరం వర్సిటీ తరపున ఎస్.కె వర్ష్నెని సత్కరించారు.



ఎస్.కె వర్ష్నెను సత్కరిస్తున్న వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి తదితరుల

## జర్నలిజం విభాగంలో ఉపాధ్యాయ దినోత్సవం



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విభాగాధిపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడు జీవితాంతం నేర్చుకునే వాడు అని, తన శీలం, చిత్తశుద్ధితో విద్యార్థులను చైతన్య పరుస్తారని అన్నారు. ఉపాధ్యాయుడు విద్యార్థులకు, సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చల్లా రామకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సిఎం వినయ్ కుమార్, సాఫ్ట్ స్కిల్స్ ఫ్యాకల్టీ డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్ తదితరులు మాట్లాడారు.

## ఎంపీఇడీ పరీక్షలను పరిశీలించిన ప్రిన్సిపాల్ ఆచార్య పి. రాజేంద్ర కర్మార్కర్







**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వ విద్యాలయం కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ విభాగాల్లో ప్రథమ సంవత్సరం రెండో సెమిస్టర్ పరీక్షలు సెప్టెంబర్ 6న ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేంద్ర కర్మార్కర్ విభాగాల లో జరుగుతున్న పరీక్షలను పర్యవేక్షించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ విభాగంలో ఎంపీ ఈడీ పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం డిపార్ట్‌మెంట్ ఆఫ్ యోగా విభాగంలో జరుగుతున్న పరీక్షలను కూడా పర్యవేక్షించారు. పకడ్బందీగా నిర్వహించడం పై ప్రిన్సిపాల్ సంతోషం వ్యక్తం చేశారు. వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ. పల్లవి, యోగా విభాగం హెడ్ డాక్టర్ రమేష్ బాబు అలాగే ఈ విభాగాల హెడ్‌లు పాల్గొన్నారు.

### ఏయూ రిజిస్ట్రార్‌కు

# ఐఎస్‌టిడి సభ్యుల సత్కారం

**రిజిస్ట్రార్ ఆఫ్ ది ఇయర్‌గా జాతీయ స్థాయిలో అవార్డు సాధించడం పట్ల హర్షం**



రిజిస్ట్రార్ కృష్ణమోహన్‌ను సత్కరిస్తున్న ఐఎస్‌టిడి సభ్యులు

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ జాతీయ స్థాయిలో రిజిస్ట్రార్ ఆఫ్ ది ఇయర్‌గా అవార్డును సాధించడం పట్ల ఇండియన్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంట్ విశాఖ ప్రాంతీయ కేంద్రం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ కృష్ణమోహన్‌ను ఐఎస్‌టిడి సభ్యులు ఘనంగా సత్కరించారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిని కాంక్షిస్తూ పనిచేస్తున్న ఆచార్య కృష్ణమోహన్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం హర్షణీయమని ఐఎస్‌టిడి విశాఖ ప్రాంతీయ కేంద్రం చైర్మన్ డాక్టర్ ఓ.ఆర్.ఎం రావు అన్నారు. ఇటువంటి అవార్డులు విశ్వవిద్యాలయ ఖ్యాతిని మరింత ఇనుమడింపచేస్తాయన్నారు. ఐఎస్‌టిడి జీవితకాల సభ్యునిగా ఆచార్య కృష్ణ మోహన్ ఉండటం తమకు గర్వకారణమన్నారు. నిరంతరం విశ్వవిద్యాలయం ప్రగతిని కాంక్షిస్తూ పనిచేసే ఆచార్య కృష్ణమోహన్ పనితీరు, సామర్ధ్యాలను గుర్తించి రిజిస్ట్రార్‌గా నియమించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ సమన్వయం చేస్తూ కార్యసాధన దిశగా నడిపించడంలో ఆచార్య కృష్ణమోహన్ సిద్ధహస్తులన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఐఎస్‌టిడి కార్యవర్గం, సభ్యులు మధువంశీ, అప్పల నాయుడు, కె.సుజాత రావు, పి.సునీల్, జి.కె రాజు, కిరణ్ బాబు, డాక్టర్ స్టాన్లీ, కె.తేజ భాస్కర్, డాక్టర్ మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎస్‌టిడి తరపున ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి, రెక్టార్ ఆచార్య కె.సమతలను సత్కరించారు.

## ఉపాధ్యాయుల నుండి మార్గదర్శకత్వం పొందాలి

**ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్**

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** శ్రీ రామానుజ ఎడ్యుకేషనల్ సొసైటి ఆధ్వర్యంలో ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ప్రతిష్టాత్మకమైన టిఎల్ఎన్ సభా హాలులో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి కృష్ణమోహన్ హాజరై ప్రసంగిస్తూ విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను స్వీకరించి ఉపాధ్యాయుల నుంచి మార్గదర్శకత్వం పొందేలా ప్రోత్సహించారు. ఉపాధ్యాయుల అనుభవాలే విద్యార్థులకు మార్గదర్శకాలన్నారు. కళాశాల యాజమాన్యం ఆయనను ఘనంగా సత్కరించింది. ఆంధ్రా యూనివర్సిటీ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం నుండి ప్రొఫెసర్ మోహన్ వెంకట్ రామ్ గారు. తల్లిదండ్రుల నుండి నేర్చుకునే పాఠాలు మరియు ఉదయం నుండి సాయంత్రం వరకు అభిరుచితో పని చేయడం యొక్క ప్రాముఖ్యతను అతను నొక్కి చెప్పాడు. కళాశాల విద్యార్థులు కళాశాల అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు సంగీతం, శాస్త్రీయ నృత్యం, మిమిక్రీ సహా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు.







# నూటికి నూరు శాతం ఉపాధి

# ఏయూ మహిళా ఇంజినీరింగ్ కళాశాల

## నాడు - నేడులో పలు అభివృద్ధి పనులు



ఏయూ న్యూస్, సెప్టెంబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ ఉమెన్ ఇంజినీరింగ్ కళాశాల 2010లో ఏర్పాటు చేశారు. ఏఐసీటీఈ ఏప్రూవ్డ్ తో 3.6 స్కేల్‌తో నాక్ ఏ గ్రేడ్ కలిగి ఉంది. ఇక్కడ చదివిన విద్యార్థులకు నూటికి నూరు శాతం ఉపాధి అవకాశాలు చేజిక్కించు కుంటున్నారు. కారణం అక్కడ విద్యార్ధులకు క్రమశిక్షణ కలిగిన విద్యతో పాటు మౌలిక సదుపాయాలు కల్పనలో భాగంగా కన్వెన్షలన్ క్లాస్ రూమ్స్ ఈ–క్లాస్ రూమ్స్, లైబ్రరీ అండ్ రీడింగ్ రూమ్, కంప్యూటర్ ల్యాబ్‌లో విద్యార్థులకు 60 కంప్యూటర్లు, అందుబాటులో ఉన్నాయి. వివిధ కోర్సులకు చెందిన విద్యార్థులకు ఇక్కడ కంప్యూటర్ నైపుణ్యం పై శిక్షణ ఇస్తున్నారు. అలాగే విద్యార్థులకు వైఫై లేబరెటరీస్, స్కిల్ లేబ్, ప్లేగ్రౌండ్, హాస్టల్ విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. అలాగే మంచి ఫ్యాకల్టీ బోధన విద్యార్థులకు నైపుణ్యంపై శిక్షణ స్టార్టప్‌లు ప్రాధాన్యత ఇస్తున్నందున ఈ కళాశాల విద్యార్థులు నూటికి నూరుశాతం ఉపాధి పొందుతున్నారు. 2021–22లో 1500 మంది విద్యార్థులు ఈ కళాశాలలో చదివితే పూర్తి స్థాయిలో ఉత్తీర్ణత సాధించిన వారందరికీ ఉద్యోగాలు సంపాదించి, రికార్డు సాధించారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో 20 తరగతి గదులు ఆధునిక సౌకర్యాలతో సమకూర్చారు. ప్రతి తరగతి గదికి 72 మంది విద్యార్థులు ఉన్నారు. యూజీ కోర్సులో భాగంగా బీటెక్ మెకానికల్ ఇంజినీరింగ్ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, బీటెక్ ఇన్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, బీటెక్ ఇన్ సివిల్ ఇంజినీరింగ్ కోర్సుతో పాటు ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్+ఎంటెక్ కోర్సులు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్‌కె బట్టి తెలిపారు.



### నాడు - నేడులో వాష్‌రూమ్‌లు ఆధునీకరణ

### రూ.18లక్షలతో నూతన వాష్‌రూమ్‌లు ఏర్పాటు

ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాడు – నేడు పథకంలో ఇక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. తరగతి గదులు ఆధునీకరణతో పాటు, నూతన వాష్‌రూమ్‌ల ఏర్పాటు, మరో 12 వాష్ రూమ్‌లు ఆధునీకరణ చేశారు. అలాగే కళాశాల చుట్టుపక్కల తుప్పలతో నిండి ఉండడంతో వాటిని ప్రొక్లెయినర్లతో తొలగిం చే కార్యక్రమం చేపట్టారు. ఈ నాడు– నేడు కార్యక్రమం ద్వారా కళాశాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు సమకూర్చారు. కళాశాల చుట్టూ పచ్చని చెట్లతో నిండి ఆహ్లాదకరమైన వాతావరణం కలిగి ఉంది. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఇక్కడ చదువుకొ నేందుకు ఎంతో ఉత్సాహం చూపుతున్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి నాడు – నేడు పథకం లో పనులు చేపట్టడంపట్ల విద్యార్థులు, అధ్యాపకులు, అభినందనలు తెలిపారు.



### ఉపాధి కల్పించే సంస్థలు

2010 నుండి కళాశాల ప్రారంభం కాగా ఇక్కడ చదివిన విద్యార్థులు ఐబీఎం, విప్రో, ఇన్ఫోసిస్, యాక్సెంచర్ తదితర జాతీయ అంతర్జాతీయ సంస్థల్లో ఉపాధి అవాకాశాలు కల్పిస్తున్నాయి. కొంత మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు విదేశాలకు సైతం వెళుతున్నారు. అలాగే ప్రభుత్వోద్యోగాలు పొందినవారు కూడా ఉన్నారు.

విద్యార్థులకు తాగునీటి సదుపాయం

ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు శుద్ధి చేసిన తాగునీరు అందించే విధంగా ఏయూ పూర్వ విద్యార్థి డాక్టర్ కుమార్ రాజా ప్రొజెక్టు ద్వారా వాటర్‌ప్లాంటును అందజేశారు. విద్యార్థులకు బెడ్‌లు పాడవడంతో వీటి స్థానంలో నూతన బెడ్‌లు ఏర్పాటు చేశారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పరిశీలించి, ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే విద్యార్థులు బుక్స్ పెట్టుకొనేందుకు అన్ని గదుల్లోనూ ర్యాకులు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే ఈ ర్యాకులు విద్యార్థులకు సరఫరా చేస్తున్నారు. విద్యార్థులు అదనంగా వసతి సౌకర్యం కల్పించేందుకు మరో భవనం నిర్మిస్తున్నారు.





మరిన్ని చిత్రాలు 6 పేజీలో









మహిళా ఇంజినీరింగ్ కాలేజి వసతి గృహం అవారణలో తుప్పలు తొలగించిన అనంతరం హాస్టల్ భవనం



ఏయూ మహిళా ఇంజినీరింగ్ కాలేజిలో ఇ. క్లాస్ రూమ్‌లో ఏర్పాటు చేసిన బెంచీలు








వసతి గృహంలో ఏర్పాటు చేసిన నూతన బెడ్‌లు

విద్యార్థుల గదుల్లో ఏర్పాటు చేసిన ర్యాక్స్







మహిళా ఇంజినీరింగ్ కళాశాలను పర్యవేక్షించి, చుట్టుపక్కల ఉన్న తుప్పలను తొలగించాలని ఉద్యోగులకు సూచనలు ఇస్తున్న ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి



మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్



మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో స్వాతంత్ర్య దిన వేడుకలు



నాడు-నేడులో వాష్‌రూమ్‌ల ఆధునీకరణ, నూతన వాష్‌రూముల నిర్మాణం





డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణ జయంతి పురస్కరించుకొని ఏయూలో ఉన్న స్వర్గీయ రాధాకృష్ణ విగ్రహానికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పూల మాలవేసి, నివాళులర్పించారు. అనంతరం ఏయూ వీసీ ఛాంబర్‌లో ఏయూ వైస్‌ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి పలు శాఖలకు సంబంధించిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్లు, వివిధ సంస్థల ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పరిశోధకులు, విద్యార్థులు, అభినందనలు తెలిపారు. అలాగే ఏయూ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ఆచార్య శోభశ్రీ, ఆచార్య కృష్ణమంజరి పవార్, వివిధ కళాశాల లెక్చరర్స్, అభినందనలు తెలిపారు.




































# ప్రతీ విద్యార్థి ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తు చేయాలి



కళాశాలల ప్రిన్సిపాల్స్‌నుద్దేశించి ప్రసంగిస్తున్న వీసీ పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

**ప్రతీ విద్యార్థి ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తు చేయాలి**

**కళాశాలలు విద్యార్థులకు సహకారం అందించాలి**

**రేపటిలోగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేయాలి**

**ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి**

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం అనుబంధ డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఉన్నత విద్యా మండలి సూచించిన ఎల్ఎంఎస్ పోర్టల్‌లో ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సూచించారు. మంగళవారం ఏయూ సెనేట్ మందిరంలో అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రక్రియలో విద్యార్థులకు అవసరమైన సహకారం, మార్గదర్శకం సంబంధిత కళాశాలల యాజమాన్యాలు అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ విద్యార్థికి ఇంటర్న్‌షిప్ కల్పనచేసే దిశగా పనిచేస్తోందని, దీనిని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలన్నారు. ఇంటర్న్‌షిప్ ప్రతీ విద్యార్థికి తప్పనిరసి చేయడం జరిగిందన్నారు. కళాశాలలు కోర్సుల వారీగా తమ విద్యార్థుల సంఖ్యను గుర్తించి, వెంటనే ఎల్ఎంఎస్ పోర్టల్‌లో వారి వివరాలు నమోదు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రెండు రోజుల్లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ఉన్నత విద్యా మండలి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. విద్యార్థిని అనువైన ఇంటర్న్‌షిన్‌ను అందించడం జరుగుతుందన్నారు. ముందుగా విద్యార్థి తనకు అనువైన ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కార్యక్రమంలో సిడిసి డీన్ ఆచార్య ఎన్.సత్యనారాయణ, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.రమాసుధ తదితరులు పాల్గొన్నారు.

# లఘుచిత్రం పోస్టర్ ఆవిష్కరణ



లఘు చిత్రం పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం రంగస్థల విభాగం విద్యార్థులు సమర్పించు 'శాంపిల్' లఘుచిత్ర పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. యూనివర్సిటీ విద్యార్థులు చిత్ర పరిశ్రమలో రాణించడం, ఉన్నత స్థానాలకు వెళ్లడం జరుగుతోందన్నారు. వర్సిటీ పరంగా విద్యార్థులకు అవసరమైన సంపూర్ణ సహకారాన్ని అదించడం జరుగుతుందన్నారు. శాంపిల్ లఘుచిత్ర నిర్మాణ బృందాన్ని అభినందించారు. విభాగం నుంచి నటన, దర్శకత్వ రంగాలలో నైపుణ్యాలను సాధించే విధంగా విద్యార్థులు తయారు కావాలన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య ఎన్.సత్యనారాయణ, డాక్టర్ శశిభూషణ రావు, డాక్టర్ జి.శ్రీనివాస్, డైరెక్టర్ విజయ్ చిలకమర్రి, నటి శిల్ప నాయక్, నరేష్ మడికి, పితాని ప్రసాద్, సుబ్రహ్మణ్యం, నాగ మల్లయ్య, తులసి గణేష్, సాయి, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రా యూనివర్సిటీలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన అధ్యాపకులను సెప్టెంబర్ 5న ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తమ సేవలందించిన వారికి గుర్తింపు ఉంటుందన్నారు. అదే విధంగా అవార్డులు బాధ్యతను కూడా పెంచుతాయని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమూర్తి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రదమైనదన్నారు. ప్రపంచానికి మేధావులను అందించే శక్తి ఒక్క ఉపాధ్యాయుడికే ఉంటుందని కొనియాడారు. అవార్డులు అందుకున్నవారిలో ఆచార్య షారోన్ రాజు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కృష్ణమంజరి పవార్, డాక్టర్ పి.శ్యామల, ప్రొఫెసర్ కె.రమాసుధ, ప్రొఫెసర్ వి.విజయలక్ష్మి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ ఇసి మెంబర్ ప్రొఫెసర్ శోభశ్రీ, ఆచార్య పి.వై. రాజేంద్రప్రసాద్, ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, ప్రొఫెసర్ ఎన్.కిషోర్‌బాబు, ఎస్‌డీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.విశ్వేశ్వరరావు. ఆచార్య పేరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.











# ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటుకు రూ 5 కోట్లు మంజూరు



▶▶ మొదటి పేజీ తరువాయి

బిటెక్, ఇంటిగ్రేటెడ్ కోర్సులను సైతం ప్రారంభించడం జరుగుతోందన్నారు. ఫుడ్ టెక్నాలజీ రంగం ఎంతో ప్రగతి సాధిస్తోందని, ఈ రంగానికి అవసరమైన నిపుణులను అందించే దిశగా ఏయూ పనిచేస్తోందన్నారు. ఏయూలో డిఫెన్స్ ఫుడ్ రీసెర్చ్ లేబరేలరీతో సంయుక్తంగా ఏర్పాటు అవుతున్న ఫుట్ లాబరేటరీ వివరాలను తెలియజేశారు. దేశ అవసరాలకు అనుగుణంగా ఆహార అవసరాలు తీర్చే విధంగా భవిష్యత్ తరం నిపుణులను తీర్చిదిద్దే వేదికగా దీనిని తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. భవిష్యత్‌లో ఆహార సంబంధ పరిశోధనలకు కేంద్రంగా ఏయూలను తీర్చిదిద్దుతున్నామన్నారు.

ఏపి ఫుడ్ ప్రోసెసింగ్ సొసైటీ సిఈఓ ఎల్.శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఏయూలో జరుగుతున్న అభివృద్ధి తమ దృష్టికి వచ్చిందన్నారు. తొలి దశలో అత్యాధునిక ఫుడ్ టెస్టింగ్ లాబరేటరీని ఏర్పాటు చేసే దిశగా రూ 5 కోట్లు నిధులు అందిస్తున్నామన్నారు. ఆర్‌కెవైవై పథకంలో భాగంగా దీనిని ఎన్ఏబిఎల్ గుర్తింపు కలిగిన ఫుడ్ టెస్టింగ్ లాబరేటరీ ఏర్పాటు చేయాలన్నారు. భవిష్యత్తులో సైతం ఏయూకు నిధులను అందిస్తామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఆచార్య కె.వి రమణ మూర్తి, ఏపిఎఫ్‌సిఎస్ సిఓఓ టి.భరత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వీరు ఏయూలో నిర్మించిన ఫుడ్, ఫార్మ టెస్టింగ్ లాబరేటరీలను సందర్శించారు. ఏయూ తరపున శ్రీధర్ రెడ్డిని సత్కరించారు.



# ఇంటర్న్‌షిప్‌ల కల్పనపై ప్రిన్సిపాల్స్‌కు వర్క్ షాప్




**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం అనుబంధ డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఉన్నత విద్యా మండలి సూచించిన ఎల్ఎంఎస్ పోర్టల్‌లో ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సూచించారు. బుధవారం ఏయూ సెనేట్ మందిరం నుంచి వర్చువల్ విధానంలో అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో వీసీ సమావేశమయ్యారు. మంగళవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ కొన్ని సందేహాలను వెలుబుచ్చారని, వాటిని నివృత్తి చేసే విధంగా ఈ వెబినార్‌ను ఏర్పాటు చేసామన్నారు. ఉన్నత విద్యా మండలి నుంచి సాంకేతిక నిపుణుడు దినేష్ ఆన్‌లైన్‌లో విద్యార్థులు వివరాలు నమోదు చేసుకునే విధానం, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో జరిగే ఇంటర్న్‌షిప్‌లు తదితర అంశాలను వివరించారు. ప్రిన్సిపాల్స్‌కు ఎదురైన పలు సందేహాలను నివృత్తి చేశారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, సిడిసి డీన్ ఆచార్య ఎన్.సత్యనారాయణ, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.రమాసుధ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సమగ్ర వికాశానికి ఉపయుక్తంగా నూతన విద్యా విధానం

## రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** విద్యార్థుల సమగ్ర వికాసానికి ఉపయుక్తంగా నూతన విద్య విధానం నిలుస్తుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. ఏయూ హెచ్ఆర్‌డిసి కేంద్రంలో నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ అంశంపై ఐడిఆర్‌సి కోర్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిత్వాన్ని అందిస్తూ వ్యక్తిని విలువైన మానవ వనరులుగా మార్చే దిశగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నూతన విద్యా విధానంలో ఏర్పాటు చేసిన మల్టీ ఎగ్జిట్, మల్టీ ఎంట్రీ ఆప్షన్ యువతకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు తమకు ఆసక్తి కలిగిన రంగంలో అవకాశం లభించిన సమయంలో వెళ్లి పనిచేసే అవకాసం ఉంటుందన్నారు. అదే విధంగా బ్లెండెడ్ విధానం వర్తమాన పరిస్తితులకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందన్నారు.

ప్రశ్నించే తత్వం, సృజనాత్మకంగా పనిచేయడం ఎంతో అవసరమన్నారు. సామాజిక ఇంజనీర్లుగా యువతను తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని నూతన విద్యా విధానం 2020 తెలియజేస్తోందన్నారు. భవిష్యత్ సమాజాన్ని నిర్మించడం లక్ష్యంగా దీనిని నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ప్రాజెక్టుల నిర్వహణ, తప్పనిసరిగా ఇంటర్న్‌షిప్ అందించడం వంటి అంశాలు విద్యార్థిని నైపుణ్యాలతో సుసంపన్నం చేస్తాయన్నారు.

కార్యక్రమంలో హెచ్ఆర్‌డిసి సెంటర్ సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్, ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# విపత్తుల నిర్వహణపై అవగాహన కల్పించాలి

## రెక్టార్ ఆచార్య కె.సమత




**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** విపత్తులు సంభవించిన సమయంలో సమర్థత, సమన్వయం, సన్నద్ధత కలిగి ఉండటం ఎంతో అవసరమని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. ఏయూ హెచ్ఆర్‌డిసి కేంద్రంలో విపత్తు నిర్వహణపై నిర్వహిస్తున్న ఐడిఆర్‌సి కోర్సును ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సహజ విపత్తులు, మానవ ప్రమేయం కారణంగా ఏర్పడే విపత్తులను నేడు మనం చూస్తున్నామన్నారు. విపత్తులపై తగిన అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. విద్యార్థులకు విపత్తులు సంభవించిన సందర్భంలో అనుసరించాల్సిన విధానాలపై అవగాహన అందించాల న్నారు. ఇటీవల ప్రపంచాన్ని కుదిపేసిన కోవిడ్ విపత్తును అందరూ సమష్టిగా పనిచేస్తూ నియంత్రించడం సాధ్యపడిందన్నారు. దీనిని నిరోధించడానికి విభిన్న వ్యూహాలను, విధానాలను అనుసరించిన సందర్భాలను ఉదహరించారు. విపత్తులు సంభవించిన సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం ఎంతో అవసరమన్నారు. వీటిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అవసరమైన వ్యవస్థను కలిగి ఉన్నామన్నారు. విభిన్న రంగాల నిపుణులు అందించే సూచనలు, జ్ఞానం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయా న్నరు. కార్యక్రమంలో హెచ్ఆర్‌డిసి సెంటర్ సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్, ఆచార్య శ్యామల, డాక్టర్ రాజమాణిక్యం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో 33 మంది డిగ్రీ కళాశాలల అధ్యాపకులు, విశ్వవిద్యాలయ ఆచార్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సామర్థ్యాలు, పోటీతత్వం అలవరచండి

## రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్




**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** విద్యార్థుల్లో సామర్థ్యాలు, పోటీతత్వం అలవరచే దిశగా అధ్యాపకులు కృషిచేయా లని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్ అన్నారు. నేడు ఏయూ కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజా వారో త్సవాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ మన జీవితంలో అత్యధిక సమయం అధ్యాపకులు, గురువులతో ఉండడం జరుగుతుందన్నారు. వారి ప్రభా వం మనపై ఎంతో ఉంటుందన్నారు. ఉపాధ్యాయ వ్యవస్థ బలంగా ఉండాలన్నారు. సమాజ నిర్మాతలుగా గురువులు నిలుస్తా రన్నారు. మనలో వ్యక్తిత్వం, వైఖరులు, విలువలు, ఆత్మస్థైర్యం, నైపుణ్యాలు వంటి విభిన్న అంశాలను పెంపొందించే చోదక శక్తిగా ఆచార్యులు నిలుస్తారన్నారు. కార్యక్రమంలో ఐసిఎస్ఐ విశాఖ కేంద్రం చైర్మన్ వగీర జొన్నాడ, పూర్వ చైర్మన్ విఠల్ కుమార్, బుర్రా భార్గవ, కార్యదర్శి మనోజ్ తదితరులు ప్రసంగించారు. అనంతరం పలువురు అధ్యాపకులను సంస్థ తరపున సత్కరించారు.


# ANDHRA UNIVERSITY
# SCHOOL OF DISTANCE EDUCATION

(Entitled by the Distance Education Bureau, UGC, New Delhi)

## ADMISSION NOTIFICATION FOR THE ACADEMIC YEAR 2022-2023

Applications are invited through online from the candidates for Admission into the following Courses in the School of Distance Education, Andhra University, Visakhapatnam for the Academic Year 2022-2023.

**A) Open and Distance Learning (ODL) Programs**

| Course | ELIGIBILITY |
|---|---|
| **I. GRADUATE COURSES : (Three-Year Duration) :** 1.B.A. (Both English and Telugu Medium) 2.B.Com. (Both English and Telugu Medium) | Intermediate/ PUC/Intermediate of A.P. Open School or equilvalent |
| 3.B.Sc.- MPC, M.P.Comp, M.Stat. Comp, M.E.Comp, M.P.Geog, M.Eco.Geog & CBZ (English Medium only) | Intermediate (With the combination of Maths, Physics, Chemistry, Statistics, Computers and Economics)/PUC or equivalent with Physical Science, and Mathematics/Intermediate with BiPC (Physics & Chemistry). However, BiPC candidates have to do Bridge Course consisting of Intermediate for 2 yrs / 3 yrs Diploma with Maths/Physics/ Chemistry / Intermediate with certain Vocational Subjects. |

**II. POST GRADUATE COURSES : (2 Years Duration) (English Medium only) :**

| Course | Eligibility |
|---|---|
| 4. M.A. English | Any Bachelor Degree |
| 5. M.A. Hindi | B.A/B.Com./B.Sc. with Hindi as one of the subjects of study. |
| 6. M.A. Telugu | B.A/B.Com./B.Sc./B.A. (Special or B.Sc. (Home Science) with Telugu as one of the subjects. |
| 7. M.A. Economics | B.A. with Economics as one of the subjects. |
| 8. M.A. History | B.A. with History as one of the subjects. |
| 9. M.A. Political Science. 10. M.A. Public Administration. 11. M.A.Sociology. 12. M.J.M.C. (Master of Journalism & Mass Communications) 13. M.A. Philosophy. 14. M.Sc.Psychology. 15. MHRM. (Master of Human Resource Management) | Any Bachelor Degree |
| 16. M.A./M.Sc. Mathematics. | B.A./B.Sc. with Mathematics as one of the subjects of study |
| 17. M.Com | Any Graduate other than B.F.A. & B.A. (OL). |
| 18. M.Sc.Botany. | B.Sc. with Botany |
| 19. M.Sc. Physics | B.Sc with Physics |
| 20. M.Sc. Organic Chemistry | B.Sc. with Chemistry |
| 21. M.Sc. Zoology | B.Sc. with Zoology |
| 22. 4 Semesters MBA HRM, Finance, Marketing. 23. 4 Semesters MBA Hospital Administration | Passed any Bachelor Degree of minimum 3 years duration. Obtained at least 50% marks (45% in case of Candidates belonging to reserved category) in the qualifying Examination |

24. 4 Semesters MCA (Master of Computer Applications) : **a)** Passed BCA / Bachelor Degree in Comp. Science Engg. or equivalent or passed B.Sc/ B.Com / BA with mathematics at 10+2 level or at Graduation level (with additional bridge courses as per the norms of the University) Obtained at least 50% marks (45% in case of candidates belonging to reserved category) in the qualifying Exam.
**b)** Passed BA/B.Com and PGDCPA offered by Andhra Univeristy

**III. ONE YEAR PG DIPLOMA COURSES : (ENGLISH MEDIUM ONLY)**

| Course | Eligibility |
|---|---|
| 25. PG Diploma in Co-operation and Rural Studies 26. PG Diploma in Computer Programming & Applications 27. PG Diploma in Management of Voluntary Organisation 28. PG Diploma in Functional English 29. PG Diploma in Travel & Tourism Management 30. PG Diploma in Environmental Studies 31. PG Diploma in Management 32. PG Diploma in Disaster Management | Any Bachelor Degree |
| **IV. DIPLOMA COURSES :** 33.Diploma in Music (Two Years) | Intermediate/ PUC/Intermediate of A.P. Open School or equilvalent |
| **V. SIX MONTHS CERTIFICATE COURSES :** 34. Office Automation & Accounting 35. Office Automation & Multimedia Technologies. 36. Office Automation & Internet Technologies. | Intermediate/ PUC/Intermediate of A.P. Open School or equilvalent |

**B) Online Programs**

1) B.Com. Accountancy : Intermediate/ PUC/Intermediate of A.P. Open School or equilvalent
2) M.A. Sociology : Any Batchelor Degree

**For admissions into online programs Visit : www.auonline.in, Contact : 9175185223**

**Note : All Courses shall have an internal assessment component of 30% marks.**

**Applications Online submission link opens from ........ 05-09-2022**
**Last date for Online submission of Applications........ 25-10-2022**
**With a late fee of Rs. 500/- ........ 31-10-2022**

* Submit only online application with scanned Certificates attachments and online fee payment **no need** to submit Physical copy of application in the University

**PH : 0891-2754966, 2550223, 2844413**
**For other details Please Visit Our website**

Visakhapatnam
Dt. 03-09-2022

**www.andhrauniversity.edu.in**

DIRECTOR

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** యువత రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అన్నారు. అఖిలభారతీయ తెరపంథ్ యువక్ పరిషత్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న నిర్వహించనున్న రక్తదాన శిబిరం గోడపత్రికను ఏయూ వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒకే రోజు రెండు వేలకు పైగా బ్లడ్ డొనేషన్ క్యాంపులను ఆవిష్కరించడం గొప్ప విషయం అన్నారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జరుగుతున్న ఈ కార్యక్రమానికి యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్. హరనాథ్, వి.బి.టి.పి సంస్థ ప్రతినిధులు రిషబ్ సురన్, విమత్ కూడలియా, వినిత్ గొలెచ, గోరవ్ సురన్ తదితరులు పాల్గొన్నారు.

### పేటెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో

# ఆంధ్ర యూనివర్సిటీ ఒప్పందం



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** నవల పేటెంట్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఆంధ్రా యూనివర్సిటీ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందంపై ఏయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.వి.జి.డి. ప్రసాద్ రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి కృష్ణ మోహన్, నవల్ పేటెంట్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ హిమ బిందు పరస్పరం సంతకాలు చేసిన ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.

యూనివర్శిటీ క్యాంపస్‌లో ఐపీ, ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మరియు స్టార్టప్‌ల సంస్కృతిని ప్రోత్సహించేందుకు ఆంధ్రా యూనివర్సిటీ పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతుందని, పేటెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో భాగస్వామ్యం చేయడంతో పాటు రక్షణలో ఎంతో దోహదపడుతుందని ప్రొఫెసర్ ప్రసాద్ రెడ్డి, ప్రొఫెసర్ వీ కృష్ణమోహన్ పేర్కొన్నారు.

ఆంధ్రా యూనివర్సిటీ డిపిఐఐటి-ఐపిఆర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య హనుమంతు పురుషోత్తంఈ ఎంవోయూ ప్రకారం పేటెంట్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, యూనివర్శిటీ ఆవిష్కరణల పేటెంట్‌బిలిటీని మూల్యాంకనం చేయడంలో, ఇండియన్ పేటెంట్ ఆఫీస్‌లో ఐపిఆర్ దరఖాస్తులను దాఖలు చేయడంలో, పొడిగించడంలో ఆంధ్రా యూనివర్శిటీకి చెందిన సెంటర్ ఫర్ ఐపిఆర్‌కు సహాయం చేస్తుందని తెలిపారు. పేటెంట్లు, ట్రేడ్‌మార్క్‌లు, కాపీరైట్‌లు, ఇండస్ట్రియల్ డిజైన్‌లు మొదలైన ఐపీ అప్లికేషన్‌లను ప్రాసిక్యూట్ చేయడానికి అన్ని మద్దతు మరియు యూనివర్శిటీ ఐపీ పోర్ట్‌ఫోలియోను పునరుద్ధరించడంలో మరియు నిర్వహించడంలో సహాయపడుతుంది.

# విభాగాల్లో రెక్టార్ ఆకస్మిక తనిఖీ



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల పరిధిలోని పలు విభాగాలను రెక్టార్ ఆచార్య కె.సమత గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విభాగాలలో పరీక్షలు, తరగతులు జరుగుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. మౌలిక వసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. విభాగంలో ఎటువంటి సమస్యలున్నా సత్వరం తమ దృష్టికి తీసుకురావచ్చునన్నారు. నిరంతరం విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా విశ్వ విద్యాలయం అధికారులు పనిచేస్తున్నామన్నారు. తరగతులు సక్రమంగా నిర్వహించాలని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని విభాగాధిపతులకు సూచించారు. విభాగాల లో ఫ్యాన్లు, లైట్లు అవసరమైన మరమ్మత్తులు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఆర్ట్స్ కళాశాలలోనికి నూతనంగా మారిన విద్యా విభాగం విద్యార్థులతో మాట్లాడారు. రెక్టార్ వెంట విద్యా విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు ఉన్నారు.

## పరీక్ష కేంద్రాలను పరిశీలన

ఆంధ్రవిశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల పరిధిలో పలు పరీక్ష కేంద్రాలను ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత పరిశీలించారు. బుధవారం మధ్యాహ్నం అడ్వాన్స్‌డ్ సైన్సెస్ భవనంలో పలు విభాగాలలో జరుగుతున్న రెండవ సెమిస్టర్ పరీక్షలను ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. రెక్టార్ వెంట విభాగాధిపతి ఆచార్య జె.సుధాకర్ ఉన్నారు.



# తాళపత్రాల డిజిటలీకరణ పనుల పురోగతి పరిశీలన

## తొలిదశ పనులు విజయవంతం
## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి హార్డ్ డిస్క్ అందజేత



ఏయూ న్యూస్, సెప్టెంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో తాళపత్రాల డిజిటలీకరణ పనుల పురోగతిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పరిశీలించారు. రూసా పథకంలో భాగంగా ప్రాచీన తాళపత్రాలను డిజిటలైజేషన్ చేసి భద్రపరచాలని నిర్ణయించారు. గత కొన్ని నెలలుగా జరుగుతున్న పనుల ప్రగతిని ఆయన సమీక్షించారు. తొలిదశ పనులు సంతృప్తికరంగా, విజయవంతంగా నిర్వహించడం పట్ల అధికారులను అభినందించారు. త్వరలో రెండవ దశ పనులను ప్రారంభిస్తామన్నారు. ప్రస్తుతం డిజిటలైజేషన్ చేసిన తాళపత్రాలను ప్రజలకు అందుబాటులో ఉంచే అంశం, విధివిధానాలపై చర్చించారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ వి.కృష్ణమోహన్, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.రమాసుధ, లైబ్రేరియన్ పి.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్స్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, వి.విజయలక్ష్మి, ఎస్.కె భట్టి, టి.శోభశ్రీ, వై.రాజేంద్ర ప్రసాద్, డీన్‌లు ఆచార్య కె.వెంకట రావు, కె.బసవయ్య, పాలక మండలి సభ్యులు ఆచార్య కృష్ణమంజరి పవార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిటలైజేషన్ చేసిన తాళపత్రాలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌ను గ్రంథాలయాధికారికి అందజేశారు.

# బి.ఇడి స్పెషల్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు విజన్ ఎయిడ్ ఇండియా శిక్షణా తరగతులు

## సర్టిఫికెట్లు అందజేసిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో బి.ఇడి స్పెషల్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు విజన్ ఎయిడ్ ఇండియా ఆధ్వర్యంలో దృష్టిలోపం కల పిల్లలకు సాఫ్ట్‌వేర్స్, పద్ధతుల గురించి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణాతరగతులకు హాజరైన విద్యార్థులకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ధృవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ సాఫ్ట్‌వేర్స్, వివిధ జీవిత నైపుణ్యాల ద్వారా వివిధ సమస్యలు ఎలా ఎదుర్కొనాలో వివరించారు. తద్వారా భవిష్యత్‌లో విద్యలు వారి జీవితంలో ఎలా ఉన్నత శిఖరాలను చేరుకోవాలో ఉదాహరణ సహితంగా తెలియజేశారు. ఆచార్య టి. షారోన్ రాజు మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యార్థుల భవిష్యత్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.వి.ఎస్ఎస్ ప్రకాష్‌రావు, డాక్టర్ ఆలి, డాక్టర్ రాము, డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422